## పురవీధుల వెంట కొనసాగిన ఊరేగింపు



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 11 | మార్చి | 2024 | పేజీలు : 8

# విద్య, వైద్యానికి పెద్ద పీట

**70 రోజుల్లోనే 31 వేల ఉద్యోగాలు ఇచ్చాం**

**ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగింటిని అమలు చేశాం**

**నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం ప్రారంభిస్తున్నాం**

**ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం**

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**68 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 10, మేజర్ న్యూస్ : ప్రజలకు విద్య వైద్యం అందిస్తే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని భావించి విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ , మిగతా 2లో..

---

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



2 లో

## రైతును రాజును చెయ్యడమే ప్రభుత్వ ధ్యేయం

**దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసిన మంత్రి దనసరి సీతక్క**



5 లో

### వరంగల్ నగరంలో రూ 280.85 కోట్లతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**

వరంగల్ జిల్లా ప్రతినిధి / వరంగల్ టౌన్ / ఖిలా వరంగల్ / మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య) జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో నగర అభివృద్ధి లో భాగంగా ఆదివారం రూ.280.85 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలతో కలసి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. వరంగల్ లోని ఎస్ ఎన్ ఎం క్లబ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు రూ 4.10 కోట్లతో పుప్పాలగుట్టలో నిర్మించిన 1500 కిలో లీటర్ల ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ ను, రూ 20 లక్షలతో ఏర్పాటుచేసిన ఫాతిమా నగర్ జంక్షన్ ను మంత్రులు ప్రారంభించారు. అదేవిధంగా రూ. 272. 12 కోట్ల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అందులో రూ. 2 కోట్లతో ఖాజీపేట, క్యుసి ఆఫీస్ (జిడబ్ల్యుఎంసి), వడ్డేపల్లి, వెంకట్రామా, నాయుడు పెట్రోల్ పంప్, టిటిడి జంక్షన్ల వద్ద అభివృద్ధి, సుందరీకరణ పనులు, రూ 2 కోట్ల వ్యయంతోబాల సముద్రం చిల్డ్రన్ పార్కు అభివృద్ధి పనులకు, 15 లక్షల



రూపాయల వ్యయంతో చేపట్టేఎంజిఎం పీడియాట్రిక్ బ్లాక్లో పిల్లలకు ఆట పరికరాల ఏర్పాటుకు, రూ 2 కోట్లతోఎస్ ఎన్ఎం క్లబ్, సికెఎం డివైడర్, బాలాజీ నగర్ జంక్షన్ల పరిధిలోని పలు జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు, రూ. 3.50 కోట్ల వ్యయంతో గోవిందరాజుల గుట్ట వద్ద ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్) నిర్మాణ పనులకు , రూ. 250 కోట్లతో జిడబ్ల్యుఎంసి పరిధిలో వరద నీటి ముంపు నివారణకు మిగతా 3లో..

# విద్య, వైద్యానికి పెద్ద పీట

మొదటి పేజీ తరువాయి..

దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మార్పు కావాలని, ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజల కోరుకున్నారని ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చి మూడు నెలలు పూర్తయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయ కత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు విద్య వైద్యం అందిస్తే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని భావించి విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అభయ హస్తం ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 11వ తేది అనగా నేడు భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లోనే అర్హుల ఇంటి ముందుకి చేరుస్తామని పేర్కొన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు నిరుద్యోగ యువతను విస్మరించిందని అన్నారు. ప్రజలందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలో నే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో వాటిని భర్తీ చేస్తామన్నారు. దీనిలో భాగంగానే 70 రోజుల్లో సుమారు 31 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. గత ప్రభుత్వం యువతను విస్మరిస్తే ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.



## కెయూ యూనివర్సిటీ పరిధిలో 68 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 11 అభివృద్ధి పనులకు గాను 68 కోట్ల రూపాయల అభివృద్ధిపనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్కలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హనుమకొండ సమ్మయ్యనగర్ లో సమగ్ర వరద నీటి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన, బాల సముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ పనులకు సంబం. దించిన శిలా ఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 11 అభివృద్ధి పనులకు గాను 68 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పారు. యూనివర్సిటీ ఏర్పాటైనప్పటి నుండి కాంపౌండ్ వాల్ లేదని, యూనివర్సిటి భూములు కబ్జా కాకుండా సర్వే చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ఒకటి రెండు రోజుల్లోనే ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య రమేష్,వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పురవీధుల వెంట కొనసాగిన ఊరేగింపు



గణపురం మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కళ్యాణ మహోత్సవం పూర్తి కావడంతో ఆదివారం సాయంత్రం నూతన వధూవరులైన శివపార్వతుల బ్రహ్మోత్సవం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల వెంట కోలాటాలు భక్తి పాటలతో కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు శివపార్వతులకు ఎదురేగి స్వాగతం పలుకుతూ భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు ఊరేగింపు మండల కేంద్రంలో కొనసాగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, మార్చి 10, సూర్య న్యూస్ : హనుమకొండ లష్కర్ బజార్ లోని సుజాత రెడ్డి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అటవీ, పర్యావరణ , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. నాటి తన బ్యాచ్మెట్స్‌తో పాటు పలువురు





సీనియర్స్ , జూనియర్స్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. నాటి జ్ఞాపకాలను తన తోటి విద్యార్థులతో పంచుకుంటూ అనందంగా గడిపారు. సెల్ఫీలు , ఫోటోలు దిగారు. వారితో కలిసి ఉల్లాసంగా డ్యాన్స్ చేశారు. బిజీ షెడ్యూల్ లోనూ మంత్రి సురేఖ తమతో ఉత్సాహంగా గడిపినందుకు వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వరంగల్ నగరంలో రూ 280.85 కోట్లతో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి పనులకు, రూ 50 లక్షలతోవరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లోని 34వ డివిజన్ లోని మెట్ల బావి అభివృద్ధి కు, రూ 10 కోట్ల వ్యయంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, అవెన్యూ ప్లాంటేషన్ పనులకు, రూ 6.60 కోట్లతో నర్సంపేట మరియు ఖమ్మం రోడ్డులో, కరీంనగర్ మరియు ములుగు భారీ ముఖ ద్వార నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ హామీల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం వారి చెంతకు చేర్చిందని, ప్రజల మనసులలో కోరికగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి (సోమవారం) ఆవిష్కరిస్తారని, ఎన్నికల నియమావళి రాకముందే ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించేలా చూడలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, గత ప్రభుత్వ హయాంలో పేదవారికి లబ్ధి చేకూర్చేలా పథకాల అందజేత జరగలేదని, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగిందని, చెప్పిందే తడవుగా మన ప్రభుత్వం 72 రోజుల్లో 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, టి ఎస్ పి ఎస్ సి ని ప్రక్షాళన చేసి నిబద్ధతగల సిబ్బందిని నియమించి యుద్ధ ప్రతిపాదికన నోటిఫికేషన్లు ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన 75 రోజుల్లోనే సుమారు 11,600 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, చిన్న గూడు కట్టుకోవాలన్నా అది ఇందిరమ్మ రాజ్యం ద్వారా మాత్రమే సాధ్యమే అని నమ్మి ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి మీ ఇంటి వద్దకే వచ్చి మీకేమి కావాలో తెలుసుకోవడం జరిగిందని, మీరు కోరిన కోరికలను ఒక్కొక్కటిగా తీరుస్తూనా్నమని, మీరు కన్న కలలను ఒక్కొక్కటిగా సహకారం చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఉద్యోగస్తులకు ఒకటో తారీకు నుండి మూడో తారీకు లోగా జీతాలు ఇస్తున్న ప్రభుత్వం తమదని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు

**మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ**

**అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

చేసుకుని మీ ముందు మాట్లాడడం గర్వంగా ఉందని జి డబ్ల్యూ ఎం సి అధ్వర్యంలో ఈరోజు లక్ష వృక్షార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలో రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున చెట్లు నాటడం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరం ఒక లక్ష చెట్లు నగర రహదారుల వెంట నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రధాన రహదార్లు, కాలనీ రోడ్లలో ఈ కార్యక్రమం జరుగుతుంది. వచ్చే 3 సంవత్సరాలలో వరంగల్ నగరంలో పచ్చదనం పెంపొందించి హరిత నగరంగా తీర్చి దిద్దడం జరుగుతుందని,ఇందులో వరంగల్ ప్రజలు కూడా భాగస్వాములై వారి కాలనీలలో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.అలాగే వరంగల్ నగరంలోని అన్ని లేఅవుట్ ఖాళీ ప్రదేశాలను అందమైన వివిధ రకాల థీమ్ పార్కులుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందని,దీనికి తోడుగా నగరంలో అన్నీ జంక్షన్లను అభివృద్ధి చేసి సుందరీకరించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలో మరో రెండు గ్యారెంటీలు అమలు చేయనున్నామని, ఇప్పటికే 4 గ్యారెంటీలను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అభివృద్ధి మీద ఉన్న ఆకాంక్ష వల్ల ముఖ్యమంత్రి నగరానికి సుమారు రూ. 260 కోట్ల నిధులను అందజేయడం జరిగిందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

### మంత్రి డా.దనసరి అనసూయ (సీతక్క)మాట్లాడుతూ.....

ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని, హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే దిశలో ముందుకు సాగుతుందని, అధికారంలోకి వచ్చిన 75 రోజులలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని, ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం ద్వారా సుమారు 5 నుండి 6 వేల రూపాయలు ఆదా చేస్తున్నామని, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందజేసే ప్రక్రియలో భాగంగా జీరో బిల్లుల వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించి తమ అందరి ముందు ఉంచుతున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్న తరుణంలో ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని అయినప్పటికిని ఒకటవ తేదీలోగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని, గతంలో ఇందిరా గాంధీ నుండి నేటి సోనియా గాంధీ వరకు విద్య రాజకీయం వంటి తదితర రంగాలలో మహిళలకు విస్తృతమైన అవకాశాలను కల్పించిందని, మహిళలను అగ్రభాగాన నిలబడతామని, ఆనాడు స్వాతంత్ర్య సంగ్రామం లో మహిళలు ఉన్నారని ప్రస్తుతం సంక్షేమ ఫలాలు మహిళలకు అందజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని సితక్క తెలిపారు.

### నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ....

నగర పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వరంగల్ నగరం ముంపుకు గురికాకుండా రూ. 250 కోట్లు కేటాయించడం, టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి భవిష్యత్తులో వరంగల్ నగరం ముంపుకు గురి కాకుండా నిధులు అందజేస్తున్న ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన మేయర్



జంక్షన్ల అభివృద్ధి, మెట్ల బావి పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రభుత్వం దూసుకుపోతుందని, అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని,ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రూప్-1,2,3 ఉద్యోగాల భర్తీ కోసం, టీచర్ ఉద్యోగాల నియామకాల కోసం మేఘా డి ఎస్ సి నోటిఫికేషన్ లను ఇవ్వడం జరిగిందని, నిరుద్యోగ యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు కోరారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ సమగ్రాభివృద్ధి జరగాలని కోరారు.లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు మహిళా శిశు సీనియర్ సిటిజన్స్ శాఖ ఆధ్వర్యంలో రూ. 19 లక్షల విలువగల 12 ద్విచక్ర వాహనాలు( మోటరైజ్డ్ వాహనాలు),5 బ్యాటరీ వీల్ చైర్లను మంత్రుల చేతుల మీదుగా దివ్యాంగ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురలినాయక్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, తూర్పాటి సులోచన సారయ్య, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణ చందర్, గుండేటి నరేందర్, పస్కుల బాబు, ముష్కమల్ల అరుణ సుధాకర్, కావేటి కవిత,పోశాల పద్మ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్ డి ఓ కృష్ణవేణి,జి డబ్ల్యు ఎం సి ఎస్ ఈ లు కృషా రావు,ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తో పాటు రెవెన్యూ పోలీస్ జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ,ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

పరకాల, మార్చి 10, సూర్య న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చిత్ర పటానికి ఆదివారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పరకాల టిఎస్ ఆర్డిసి డిపో ఎదుట పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , దేవేందర్ ల ఆధ్వర్యంలో సిఎం రేవంత్రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్మెంట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం ప్రకటించారు.





కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిసిసి చేనేత సెల్ అధ్యక్షులు దాసరి బిక్షపతి, మాజీ సర్పంచ్ ఇనగాల రమేష్, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, గూడెల్లి సదన్ కుమార్, లక్కం వసంత శంకర్, నాగరాజు, మచ్చ సుమన్, చందుపట్ల రాజిరెడ్డి, సురేష్, వీర్ల రాజు, మాచబోయిన రాజు, ఒంటేరు రాంమూర్తి, ఉడుత సంపత్, బొచ్చు మోహన్, అనంత్, సంపత్, దాసరి రమేష్, గోవింద సురేష్, ఒంటేరు రవికుమార్, దామ అనిల్, స్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.




## డోర్నకల్ మున్సిపాలిటీ 'హస్త' గతమేనా?

### చక్రం తిప్పిన నూకల

### కారు దిగేందుకు నూకల స్నేహ హస్తం

### డోర్నకల్ కారు ఖాళీ

డోర్నకల్ మార్చ్ 10: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ నియోజక వర్గంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగలనుంది నియో జకవర్గం లోని రెడ్డి వర్గానికి చెందిన నాయకులంతా నూకల నరేష్ రెడ్డి నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనునట్లు తెలుస్తుంది.నరేష్ రెడ్డి నాయకత్వంలో పురుషోత్తయగూడెంలో రెడ్డి నాయకులంతా కలసి భవిష్యత్తు కార్య చరణ పై సుదీర్ఘ మంతనాలు జరిపిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం.అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవనున్నట్లు తెలిసింది అలాగే డోర్నకల్ మండలంలో కూడా టిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ వాంకుడోతి వీరన్న వైస్ చైర్మన్ కేశపోయిన కోటిలింగం మున్సిపల్ వార్డు సభ్యులు కాలా సురేందర్ కుమార్ జైన్ తో పాటు ముఖ్య నాయకులంతా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం బిఆర్ఎస్ పార్టీకి కొంత మేరకు నష్టం జరగనుంది అని ప్రజలు డోర్నకల్ లో చర్చించుకుంటున్నారు.ఇది జరిగితే డోర్నకల్ మున్సిపాలిటీ 'హస్త' గతం కానుంది. మరికొద్ది రోజుల్లో ఈ ప్రచారానికి తెరపడే అవకాశం ఉంది.చుద్దాం 'హస్త' గతం అవుతుందా?? కారు గేరు మారుతుందా??

# అమిత్ షా సభను విజయవంతం చేయండి



### బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి

కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో బిజేపి లోకి చేరిన యువత

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 10, మేజర్ న్యూస్ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతున్న బిజేపి బూత్ సంకల్ప్ సమ్మేళనం సభ ను విజ యవంతం చేయాలని బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి పిలుపు నిచ్చారు. మార్చ్ 12న హైదరాబాద్ ఎల్బి మైదానంలో జరిగే సమావేశానికి జిల్లా నుండి పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆ పై స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిశ నిర్దేశం చేయనున్నారని చెప్పారు.

### దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో...

60 వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల కు చెందిన నేతలు, యువత, మహిళలు , స్థానిక ప్రజలు రావు పద్మారెడ్డి సమక్షంలో బిజేపిలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి



అహ్వానించారు.. కార్య క్రమంలో కొలను సంతోష్, కార్పొరేటర్ చాడ స్వాతి రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, పులి సరోత్తం రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యభామ నటీనటుల కోసం వరంగల్లో ఏర్పాటు చేసిన స్టార్ మా



వరంగల్ టౌన్ , మార్చి 10, సూర్య న్యూస్: ప్రముఖ తెలుగు ఎంటర్టైన్మెంట్ ఛానెల్ అయిన స్టార్ మా, వరంగల్లో తమ ప్రముఖ షో 'సత్యభామ' లో ఎక్కువ మంది అభిమానించే పాత్రలు సత్యభామ , క్రిష్ణ కోసం ఆకట్టుకునే రీతిలో ఆదివారం రిసెప్షన్ను నిర్వహించింది. ఎంతోకాలంగా అభిమానులు ఎదురుచూస్తున్న సత్యభామ, క్రిష్ణ ఊహించిన ఆన్-స్క్రీన్ వివాహాన్ని ఈ కార్యక్రమం వేడుక చేసుకుంది. ఈ రిసెప్షన్ ఈ షో కు ప్రత్యేకమైన ప్రచార కార్యకలాపంగా ఉపయోగపడింది. ఈ సీరియల్ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి వరంగల్లోని వెంకటేశ్వర కన్వెన్షన్ , గార్డెన్లో ఈ రిసెప్షన్ నిర్వహించారు. అభిమానులు తమ అభిమాన టీవీ తారలను కలుసుకుని, పలకరించడానికి, సరదా ఆటలు ఆడుకోవడానికి సత్యభామ , క్రిష్ణతో సరదాగా గడిపేందుకు అత్యుత్తమ అవకాశం అందించింది. ప్రస్తుతం, 'సత్యభామ' ఎపిసోడ్లు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు స్టార్ మాలో ప్రసారమవుతున్నాయి. సత్యభామ , క్రిష్ణ ప్రేమకథ ప్రేక్షకులను అశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ రిసెప్షన్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ ప్రత్యేక కార్యక్రమ నిర్వహణ గురించి ఒక అభిమాని వసంత మాట్లాడుతూ , 'వరంగల్లో ఏర్పాటు చేసిన ఈ వేడుక మాకు అపూర్వ అనుభూతులను కలిగించింది . ఇంతమంది తారాగణాన్ని ఒకే చోట చూడటం వారితో కలిసి గేమ్స్ ఆడటం ... ఆ





ఆనందం మాటల్లో వర్ణించలేను ' అని అన్నారు ఈ రిసెప్షన్ కు హాజరైన వరంగల్ వాసి సులోచన మాట్లాడుతూ ఈ సీరియల్ లో సత్యభామ ను చూస్తుంటే మా మనమరాలినే చూస్తున్నట్లుంది. అందుకే ఈ సీరియల్ ను అసలు మిస్ కాను. టివిలో కనిపించే వారు మా కళ్ళముందు వున్నారంటే అసలు నమ్మలేక పోయాను. స్టార్ మా వాళ్లు మా లాంటి అభిమానుల కోసం ఒక చక్కటి కార్యక్రమం చేశారు' అని అన్నారు. స్టార్ మా అసాధారణమైన వినోద అనుభవాలను ప్రేక్షకులకు అందించడానికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని సంచలనాత్మక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆహ్లాదపరిచేందుకు ఎదురుచూస్తోంది.

# రైతును రాజును చెయ్యడమే ప్రభుత్వ ధ్యేయం



## రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసిన మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 10 (మేజర్ న్యూస్): రైతును రాజ్యం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ములుగు మండలం లోని కొడిషల కుంట, గర్తురు తండా, రామచంద్రపూర్, ముద్దునూరు తండా, శ్రీ నగర్, దేవనగర్, మల్లం పెల్లి గ్రామాలకు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగు నీటిని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత 10 యేండ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్ల రూపాయలు దోచుకొని మన ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వకుండా ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం చేస్తే ప్రభుత్వం ఏర్పాటు అయి 3 నెలల వ్యవధిలోనే రైతులు పడుతున్న బాధలను చూసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించడం జరిగిందని, ఎన్ని యేండ్ల నుండి రైతులు పడుతున్న గొసలు



ఇక ఉండవు రైతును రాజు చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

# మహిళా చైతన్యపు ఆద్యురాలు సావిత్రిబాయిపూలే

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



కురవి మార్చి10,మేజర్ న్యూస్ (సూర్య): మహిళా చైతన్యానికి ఆద్యురాలు సావిత్రిబాయి పూలే నని సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని సిపిఐకురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం సమాజంలో అంటరానితనం, స్త్రీల పట్ల భయంకరమైన వివక్షత ఉన్న రోజులలో అక్షరంతోనే స్త్రీలలో అభివృద్ధి సాధ్యమని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో తను విద్య నేర్చుకుని మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, ఎన్ని ఆటంకాలు, అవమానాలు ఎదురైనా స్త్రీలకు విద్య నేర్పిన మొట్టమొదటి మహిళా గురువు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారి స్ఫూర్తితో నేటి మహిళలు అన్ని రంగాలలో ఆగ్ర పథాన నిలవడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు సిపిఐ కొరవి మండల కార్యదర్శి కరణం రాజన్న తురక రమేష్ పోలేపాక వెంకన్న సామెల్ వీరన్న బూర్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు ఆర్థిక సహాయం అందచేత

### పర్వతగిరి మండల బిఆర్ఎస్ నాయకులు

పర్వతగిరి( మార్చ్ 10) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని చెరువుకొమ్ముతండాలో గత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో ముగ్గురి నిరుపేద గృహాలు దగ్ధమై పోయినాయి. వారి కుటుంబాలను పర్వతగిరి మండల టిఆర్ఎస్ నాయకులు పరిశీలించి బాధితులను ఓదార్చారు. మూడు గృహాల బాధితులకు యంపీపి కమలాపంతులు ఒక్కొక్కరికి 2000/-ఆర్థిక సహాయం అంద చేయగా,ముగ్గురికి జిల్లా కోఆప్టెడ్ సభ్యులు సర్వర్ బట్టలు సమకూర్చారు. మాజీ ఉపసర్పంచ్ బాలాజి బియ్యం నిత్యావసర సరుకుల ్. ఈ ఓదార్పు కార్యక్రమంలో మండల బీఆరెస్ అద్యక్షులు రంగు కుమార్,నాయకులు చీమల బిక్షపతి,పిండి వెంకటేశ్వర్లు ,ధారావత్ బాలు,సపాట్ రమేశ్,బానోత్ ఈరు, చంద్రు,ధర్మా.తండాపెద్దలు పాల్గొన్నారు.

# విద్యా ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే

### బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 10, మేజర్ న్యూస్: విద్య ప్రాముఖ్య తను చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించా లని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వి నయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మహాత్మ సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ నుండి ఆదివారం ఉదయం హనుమకొండలోని నందన బ్రాంకెట్ హాలో ఏర్పాటుచేసిన ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ తెలంగాణ మదర్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హన్మకొండ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి ,నీలిమారెడ్డి, ఎట్టా .సుధారాణి ,నూకల .ఉషా రెడ్డి ,మదర్స్ కమిటీ బాధ్యులు తదితర మహిళా మణులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మదర్స్ కమిటీ బాధ్యులు హనుమాండ్ల ఝాన్సీ రాజేంర్ రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించారు.


# నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదివారం ప్రకటించారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో సంగెం రమేష్ ను రెండవ సారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబికా దేవి మల్లికార్జున స్వామి కళ్యాణం, శోభాయాత్ర

సీరోల్ మార్చ్ 10: మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నల్లెల్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని టేకులతండా సమీ పంలోని ప్రస్తుతం గాజతండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోని మల్లన్న స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి ఒంటిగంట సమయంలో శివపార్వతుల కళ్యాణం స్వామి వారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం రోజున కళ్యాణ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఉత్సవమూర్తులను నల్లెల్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లెల్ల, టేకులతండా, గాజతండా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి నీళ్ళు ఆరాపోసీ మంగళహారతులతో మేళతాళాలు డప్పు చెప్పుళ్ళ మధ్య స్వామి వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వీరభద్రం. ఆలయ ప్రధాన అర్చకులు అశోక్ ఆచార్యులు, ఆలయ పూజారి లింగ స్వామి ఆలయ నిర్మాణ దాతలు బండి.వెంకన్న, అంబటి. మల్లి కార్జున్. ఉప్పలయ్య, సుధాకర్, వినోద్, వాసు భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## తొర్రూర్ కాంగ్రెస్ ఆకర్ష్ 16వ వార్డు నుండి అనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో చేరిక



తొర్రూర్ మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య): తోరూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొరూర్ మున్సిపాలిటీకి చెందిన 16 వార్డుకు సంబంధించిన బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు. మూల .శ్రీనివాస్, బీ.సీ .సెల్ అధ్యక్షులు మూల. నాగయ్య ,ఈరోజు బి.ఆర్.ఎస్. పార్టీకి రాజీనామా చేసి వార్డు కౌన్సిలర్ బిజ్జాల. మాధవి అనిల్ కుమార్ ,ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్ వర్గ ఇన్చార్జ్ ,అనుమాండ్ల .ఝూన్సీ రాజేందర్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝూన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ,ఝూన్సీ రాజేందర్ రెడ్డి ,మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడు కుంటామని పార్టీలకతీతంగా, తొర్రూర్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి. రామచంద్రయ్య, వైస్ చైర్మన్. జినుగు .సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని. సోమయ్య, వార్డు కౌన్సిలర్ ,బిజ్జాల. మాధవి అనిల్ కుమార్, బసవ బోయిన. వినోద్, ముద్దసాని. సురేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలు నిల్... ఇన్కమ్ ఫుల్



**-జాడ లేని ఎక్సైజ్ శాఖ**

**- నిబంధన ఉల్లంఘన పై చర్యలు శూన్యం**

**- మందుబాబుల ఆవేదన**

ఖానాపూర్, మర్చి09, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి మద్యం అమ్మకాలు జరుగుతున్న విషయం విధితమే. కాగా వైన్ షాప్ కొచ్చే మందు ప్రియులకు కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కస్టమర్ దేవుడు లాంటివాడని, పరిగణించిన యజమానులు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. కానీ అవేవీ మాకు పట్టవు అన్నట్టుగా వాళ్లే వస్తారు... వాళ్లే తాగిపోతారు.. అనే రీతిలో వైన్ షాప్ నిర్వాహకులు వ్యవహరించడం విడ్డూరం. ఎక్సైజ్ శాఖ వారు వైన్ షాప్ యాజమాన్యానికి పలు నిబంధనలను కేటాయించి నిబంధనల ప్రకారం వైన్ షాపులు నడుపుకోవాలని సూచిస్తారు. కానీ గ్రౌండ్ లెవెల్ కి వస్తే వైన్ షాప్ యాజమాన్యం నిబంధనలను గాలికి వదిలేసి స్వలాభం కోసమే మద్యం అమ్మకాలు చేస్తూ, మందు ప్రియులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అవ్వడమే కాకుండా నిబంధనల ప్రకారం సౌకర్యాలు లేని వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవడం శూన్యంగా మారింది. వైన్ షాపులకు ఇన్కమ్ ఫుల్ గా ఉన్న కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి... కమిషన్ ల కు కక్కుర్తి పడిన ఆప్కారి శాఖ వైన్స్ యాజమాన్యాన్ని మందలించకపోగా.. మందుబాబులకై కనీస ఏర్పాట్లను పరిశీలించే స్థితిలో కూడా లేకపోవడం గమనర్హం. సాధారణ సౌకర్యాలుగా మూత్రశాల, మరగుదొడ్లు, నల్లాలు, వైన్స్ ప్రహరీగోడ, లేకుండానే వైన్ షాపులు కొనసాగిస్తున్నారు. మందు ప్రియులు బహిరంగ ప్రదేశాలలో మూత్రలు పోయటం, మరుగుదొడ్ల వాడకం జరుగుతుంటే స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న ఎక్సైజ్ అధికారులు ప్రేషక పాత్ర పోషించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇకనైనా అధికారులు స్పందించి మండలంలో నెలకొల్పిన వైన్ షాపులను పరిశీలించి మందుబాబులకు కనీస సౌకర్యాలు కల్పించాలని మందు ప్రియులు పేర్కొంటున్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక పట్ల హర్షం

**ఆనందోత్సవంలో టపాసుల పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోరికే బలరాం నాయక్ విజయానికి తోడ్పడాలి**

**అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని శబదం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ**



బయ్యారం మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన శుభసందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి విజయ సంకేతం తెలిపినారు. అనంతరం జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ కి అభ్యర్థిగా ఎంపిక చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున ఖర్గేకి,రాహుల్ గాంధీకి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బయ్యారం మండల పార్టీ పక్షాన ప్రత్యేకధన్యవాదములు తెలియజేశారు. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, మనం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించుకుంటే మన నియోజకవర్గం కూడా ఎంత అభివృద్ధి అవుతుందని తెలియజేశారు. పోరిక బలరాం నాయక్ విజయానికి కాంగ్రెస్ నాయకులు తోడ్పడి భారీ మెజార్టీతో గెలిపిస్తామని శబదం చేశారు. ఈ కార్యక్రమం నిర్మలా రెడ్డి,సత్తిరెడ్డి, గోపయ్య, సీతారాంరెడ్డి, లింగయ్య, అశోక్, బాస్కర్, రమేష్, రమేష్, వెంకన్న, స్వామి, నాగరాజు, రవి, శ్రీనివాస్, సతీష్, యాదగిరి,మధుకర్ రాజు పాల్గొన్నారు..

## ఉన్నతమైన జీవిత విలువలను అలవర్చుకోవాలి

**పూర్వ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు**

**ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



కేసముద్రం, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళు తుందని నాటి ప్రధానోపాధ్యా యుడు స్వరాజ్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ 2002-03 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల పూర్వ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుం దని, ఉన్నతమైన జీవిత విలువలను అలవర్చుకో వాలని అన్నారు. అనంత రం పూర్వ హెచ్ఎంతో పాటు ఆ బ్యాచ్ కు బోధించిన ఉపాధ్యా యులు ఉపేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి,నమ్మాళ్ వార్, రాజవీరు, బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి, గర్నెపల్లి వెంకటేశ్వర్లు,దుర్గాప్రసాద్, అజిజ్ ఖాన్, మురళీకృష్ణ, సాయిలు, కళ్యాణి, బండారు మధు, రిటైర్డ్ అటెండర్ మదార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2002-03 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, లింగాల నేతాజి, ముదిగిరి సాంబయ్య,భూక్య బాలు, గొట్టం లవన్, బోడ బాల రాజు,భూక్య వాల్య, చిలువేరు సాయి, జయ, అనిత, ముల్క జ్యోతి, స్వాతి, కాట్రావుల సతీష్, పాల్గొన్నారు.



## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్‌కు ఘనంగా సన్మానం**

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి10,మేజర్ న్యూస్(సూర్య): శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా గడపాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు .మహబూబా బాద్ జిల్లాలో యూనిట్ నందు విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖలో తన సర్వీస్ ను పూర్తి చేసుకుని ఆదివారం పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్ ఏ.సంజీవ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తన కార్యాలయం లో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగారడ్స్ భాస్కర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సిసి రోడ్డు పనులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సిడిఎఫ్ నిధుల నుండి మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా సిసి రోడ్డు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గూడ మహేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, సీనియర్ నాయకులు కూస సుదర్శన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ , కూస వెంకట్ రెడ్డి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్, మాజీ వార్డు సభ్యులు చాపల మధుకర్, పెంతల రాజు, నాయకులు నిలిగొండ సూరయ్య, మేడిద అశోక్, కూస కుమారస్వామి, ఆయా గ్రామాల గ్రామ పార్టీల అధ్యక్షులు బాలు నాయక్, నర్సు నాయక్, రమేష్ నాయక్, నర్సింహ నాయక్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస కరుణాకర్, చెవ్వ యాదగిరి, పెండ్లి అయిలయ్య, కూస రవి, గోనె సాయిబాబు, కడుదూరి రాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్‌గా హుస్సేన్ నాయక్ ఎన్నిక పట్ల బిజెపి శ్రేణుల హర్షం స్వీట్లు పంపిణీ



కేసముద్రం, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ గా జాటోత్ హుస్సేన్ నాయక్ ఎన్నిక కావడం పట్ల కేసముద్రం మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆదివారం భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాదిల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో హుస్సేన్ నాయక్ కు అభినందనలు తెలుపుతూ ఆయన నియమాకానికి కృషి చేసిన జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పాదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ..హుస్సేన్ నాయక్ మానుకోట నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు నిర్వహించి భారతీయ జనతా పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి,బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, మల్యాల రాములు, వేముల సతీష్ రెడ్డి,ఉప్పు నూతన రమేష్,ఎలబోయి న కరుణాకర్,జూలకంటి తిరుపతిరెడ్డి,పాదిల వెంకటరెడ్డి,బచ్చు లక్ష్మీనారాయణ,కొనకంటి రవీందర్ రెడ్డి,వీరభద్రా చారి, ఆకుతోట శివ, బెజ్జం సురేష్,నూనవత్ మధుకర్,గణేష్, పోలు సుధాకర్,మచ్చిక అశోక్, చెరుకు శ్రీనివాస్, దుగ్గరి వీరేంద్ర చారి, బొల్లోజు శ్రీనివాస్, ఆచారి, కాంతాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 12న హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని ఉద్యమకా రుల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి కోరారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల సమావేశంను మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, పోతు జ్యోతిరెడ్డి ఆదేశానుసారం ఈనెల 12న మంగళ వారం హైదరాబాద్ లో ఉద్యమకారుల మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో ఉద్యమకారులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు అంగోతు వీరాసింగ్, కోశాధికారి సింగారపు సునీల్ కుమార్, శీలం రాజు, బానోతు గణేష్, నూకల ముత్తయ్య, కాటి రాంబాబు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ వారియర్స్ శిక్షణ పొందిన కానిస్టేబుళ్లకు సైబర్ నేరాల నివారణ గురించి అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ టౌన్,మార్చి10, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు చేదించడం గురించి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆదివారం నాడు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ప్రతీ పోలీస్ స్టేషన్ నుంచి ఒక కానిస్టేబుల్ ను సైబర్ వారియర్స్ నియమించి శిక్షణ ఇవ్వడం జరిగింది. సైబర్ వారియర్స్ వర్టికల్ ద్వారా వీరు సేవలు అందించడం జరుగుతుందిని. పోలీస్ స్టేషన్ కు సైబర్ నేరానికి సంబంధించిన దరఖాస్తు రాగానే వెంటనే స్పందించి కేసు నమోదు చేయాలని ఫిర్యాదికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని బ్యాంక్ అకౌంట్ నెంబర్, మరియుఎలాంటి సైబర్ నేరం జరిగింది, ఏ నెంబర్ నుండి ఫోన్ వచ్చింది, ఫిర్యాది కి సంబంధించిన ఫోన్ నెంబర్, ఇమెయిల్ ఐడి తదితర అంశాలు ఎఫ్ఐఆర్లో నిక్షిప్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాలు



జరగకుండా ప్రతిరోజు ప్రజలకు అవగాహన కల్పించాలని సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూపులలో సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోస్టు చేయాలని సూచించారు. మరియు సైబర్ క్రైం ద్వారా ఆర్థికపరంగా నష్టపోయిన బాధితులు ముందుగా నేషనల్ సైబర్ క్రైం విభాగం హెల్ప్ లైన్ నంబర్ 1930 సమాచారం అందజేయడం ద్వారా బాధితులకు సత్వరమే అందించే న్యాయంపై స్టేషన్ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ హెల్ప్ లైన్ నంబరు తక్షణమే సమాచారం అందించడం ద్వారా సంబంధిత బాధితులు ఖాతాల నుండి సైబర్ నేరగాళ్ళు డబ్బును మళ్ళించబడిన ఖాతాలకు సంబంధించిన లావాదేవిలను పూర్తి నిలుపదల చేయబడుతుందని. ఈ విధంగా సైబర్ నేరగాళ్ళ ఖాతాలకు మళ్ళించబడిన డబ్బు తిరిగి బాధితులకు అందజేసేందుకుగాను పోలీస్ స్టేషన్ స్థాయిలో అధికారులు ఇబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతల గురించి సైబర్ క్రైమ్ (డి4స) ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఎస్.ఐ కరుణాకర్ సైబర్ వారియర్స్ కు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులపై(ఎన్.సి.ఆర్.పి) నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (సి.వై.సి.ఏ.పీ. ఎస్) సైకాప్స్ పోర్టల్ , సైబర్ నేరగాళ్ళ చేతుల్లో ఆర్థికంగా మోసపోయిన బాధితులు స్టేషన్లో ఫిర్యాదు అందజేసే బాధితులు ముందుగా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా జరిగిన మోసానికి సంబంధించి పూర్తి వివరాలను తెలుపుతూ ప్రజలు ఫిర్యాదు చేసే విధానంతో పాటు, పోలీస్ పరంగా బాధితులకు అందించే సహకారం, ఏవిధమైన చట్టాలు, సెక్షన్లను అనుసరించి అధికారులు కేసులు నమోదుచేయాల్సి వుంటుంది. ఈ పోర్టల్ ద్వారా ఏవిధమైన ఎలాంటి పత్రాలను ఆప్ లోడ్ చేయాల్సి వుంటుంది. అలాగే బాధితులు నష్టపోయిన డబ్బు తిరిగి బాధితులకు వచ్చేందుకు పోలీస్ అధికారులు జరపాల్సిన ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి అంశాలతో పాటు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాల వేదికగా సైబర్ మోసాలకు సంబంధించి నమోదయిన కేసుల్లో సైబర్ నేరగాళ్ళను గుర్తించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో స్టేషన్ పరిధిలోని




ముందుగా తీసుకోవాల్సి చర్యలపై సైబర్ క్రైమ్ (డి4సి) ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఎస్.ఐ కరుణాకర్ సైబర్ వారియర్స్ కు అవగాహన కల్పించారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం, రాజ్ తండా కు చెందిన ఎన్. రఘు రామ్ అనే వ్యక్తి కి సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి మేము బజాజ్ ఫైనాన్స్ నుండి మాట్లాడుతున్నామని మీకు లోన్ ఇస్తామని మాయ మాటలు చెప్పి, రిజిస్ట్రేషన్ ఫీ, ప్రాసెసింగ్ ఫీ అని మాయమాటలు చెప్పి బాధితుని వద్ద 48249/- ఆన్లైన్ ద్వారా లాగినారు.బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారు వెంటనే 1930 కి కాల్ చేయగా సైబర్ సెక్యూరిటీ వాళ్ళు అకౌంట్ ను ఫ్రీజ్ చేయడం జరిగింది. కొన్ని రోజుల్లోనే బాధితునికి తాను మోసపోయిన మొత్తం సొమ్మును తిరిగి బాధితునికి అందించడం జరిగింది. ప్రజలు కూడా ఎవరైనా సైబర్ నేరానికి గురై ఉంటే వెంటనే 1930 కి ఫోన్ చేసి వివరాలు అధించాలిని లేదా దగ్గరలో పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేస్తే మా సైబర్ వారియర్స్ ద్వారా నష్టపోయిన సొమ్మును తిరిగి బాధితులకు అందించేల కృషి చేయడం జరుగుతుందన్నారు.

# తక్షణమే జీపీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

### హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



కేసముద్రం, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): గత 10 సంవత్సరాలుగా గత బారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పారదర్శకత జవాబుదా రీతనం కలిగిన ప్రజాపాలన ను తెలంగాణరాష్ట్రంలోని నిరుపేదలకు అందిం చాలనే ఉద్దేశ్యంతో ప్రజల చేత ప్రజాస్వామ్యం లో భారత రాజ్యాంగం కల్పిం చిన ఓటు హక్కు ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్యాలయాలల్లో విధులు నిర్వహి స్తున్న పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియను చేపట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్. సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కేసముద్రం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 04 సంవత్సరాల ప్రోహిబెషనరీ పీరియడ్ ముగిసి రెగ్యులరైజ్ కాబడిన పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం బదిలీలు చేయాలని.అదేవిధంగా ప్రోహిబెషనరీ కాలాన్ని వారి సర్వీస్ బుక్ లల్లో పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే అని,కానీ ఈ భాధ్యతను కొందరు అధికారులు విస్మరించడం పట్ల ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని విష్ణువర్ధన్ కోరారు. అంతేకాకుండా పంచాయ తీ రాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలి అనే నిబంధన వున్నా కూడా జిల్లాలో 90శాతం మంది వారి విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలకు షటిల్ సర్వీస్ లు చేస్తూ సమయపాలన పాటించడం లేదని, ఇదంతా బహిరంగానే జరుగుతున్నా సంబంధిత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఈ విషయమే జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని విష్ణువర్ధన్ కోరారు.

# వికలాంగుల వాహనాల పంపిణీ

తొర్రూర్ మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ నుండి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి, ఆదేశాల మేరకు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు .జాటోత్. హమ్యా నాయక్, రాయపర్తి. మండల. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .ఈదులకంటి. రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ ధర్మకర్త పెండ్లి మహేందర్రెడ్డి రాయపర్తి మండల యూత్ నాయకులు కళ్యాణ్ గౌడ్ రాయపర్తి మండల యూత్ మైనార్టీ నాయకులు ఎండి రియాజ్ లు వరంగల్ నగరంలో నిర్వహించిన వికలాంగుల వాహనాల పంపిణీ చేయు కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. కార్యక్రమంలో,గౌరవ దేవదాయ శాఖ మంత్రి. కొండా. సురేఖ ,గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి .శ్రీనివాస్ రెడ్డి ,గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలంకు చెందిన బందనపల్లి. గ్రామానికి చెందిన వికలాంగుడు , గూగులోతు. రాంజీకి ద్విచక్ర వాహనం పంపిణీ చేయడం జరిగినది. సందర్భంగా గూగుల్ రాంజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు.



# సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

### అక్షరమే ఆయుధమని నమ్మిన ఆదర్శనీయురాలు

### కుల మత వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత

తొర్రూర్ మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య): త్వరలోనే సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెదగాని.సోమయ్య మాట్లాడుతూ పిల్లలు చదువు ఇంటికి వెలుగు నింపుతుందని వంద సంవత్సరాల క్రితమే గుర్తించిన మహోన్నత మూర్తి దేశంలో కుల మత వివక్షకు వ్యతిరే కంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దర్శనకురాలు, సావిత్రిబాయి పూలే. వేల సంవత్సరాలుగా భారత స్త్రీ జాతికి విద్య విజ్ఞానం అందుబా టులో లేదు మన్వాదుల చాందస వాదుల చెర నుండి విముక్తి కలిగించే విద్యా విజ్ఞానాన్ని స్వేచ్ఛ స్వాతంత్రం లను స్త్రీ జాతికి ప్రసాదించాలని సంకల్పంతో ఎన్నో అవాంతరాలు వచ్చినా సాహసంతో ముందుకు సాగి ఆధునిక మహిళా లోకానికి ఒక రోల్ మోడల్ గా నిలిచింది. విద్య ద్వారానే వారి జీవితాలలో మార్పు తీసుకురాగలమని భావించి విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిన వీర వనిత విద్యాబోధనను ప్రారంభించి, మొట్టమొదట మహిళా ఉపాధ్యాయురాలుగా దేశ చరిత్రలో మొదటి స్థానంలో నిలిచింది. ఆమెనే సావిత్రిబాయి పూలే సమాజంలో ఉన్నటువంటి దురుమతులను అజ్ఞాన అంధకారంలో కొట్టుమిట్టాడుతు న్నటువంటి మహిళలతో బాలికలకు ముఖ్యంగా వెనుకబడి ఉన్న క్రింది కులాల బాలికలకు విద్యను అందించాలని 1884వ సంవత్సరంలో మొదటి బాలికల సంస్థ స్థాపించి అందులో తనే ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించింది అనాధ కాలంలోనే 40 బాలికలకు విద్యను అందించింది. అంతేకాకుండా ఎంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు సావిత్రిబాయి పూలే ఒక విద్య సామాజిక విప్లవ కారి నిగా సామాజిక స్త్రీ విప్లవకారిగా, రచయితగా ,మానవతావాదిగా, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేసినటువంటి సాహస వీరనారి ఆమె వారికి ఇవే మా ఘన నివాళులు .ఈ కార్యక్రమంలో నాయకులు బండారు .వెంకన్న గౌడ్, దంతాలపల్లి .రవి మాలే. మోహన్ రావు ,పాల. శ్రీను అన్న తదితర నాయకులు పాల్గొన్నారు.